సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 16 జనవరి 2025 పేజీలు 8

## కృష్ణాజిల్లా అభివృద్ధి పనులపై సీఎంని కలిసిన ఎంపీ బాలశౌరి

వివరాలు 8లో...



# గద్దె కా.. హుకుం

- మూడు సార్లు గెలిచేశాం అనే గర్వమా?
- తాను ఏం చేసిన చెల్లుతుంది అనే ధీమానా?
- అనుమతులు లేకుండానే విగ్రహాలు ఏర్పాటు
- పెచ్చుమిరిపోతున్న అక్రమాలు
- మౌనమునుల వేషంలో.. టౌన్‌ప్లానింగ్ అధికారులు

ఏయ్.. ఇక్కడ నేనే కింగ్... నేను పెట్టినవే రూల్స్.. ఆ రూల్స్ ఇష్టానికి మారుస్తు ఉంటాను. అది మీరు గప్ చుప్‌గా ఫాలో అవ్వాలి.. అది వదిలేసి మీరు ఏమైన పిచ్చి పనులు చేశారో.. మిమ్మల్ని ఉద్యోగంలో నుంచి పీకేసి మారుమూల గ్రామాలకు ట్రాన్సఫర్ చేయించేస్తానంటూ గద్దె కా హుకుం జారీ చేస్తున్నారు. ప్రస్తుతం విజయవాడ తూర్పు నియోజవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అనుతులు లేకుండా నిర్మిస్తున్న దిమ్మెల విషయం కృష్ణలంకలో పెద్ద హాట్ టాపిక్‌గా మారింది.



వివరాలు 2 లో

# సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరంగం

**విచక్షణారహితంగా కొట్టడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన క్షతగాత్రుడు**

**సర్కిల్ ఇన్స్పెక్టర్ తీరుపై స్థానికులు ఫైర్**





**జగ్గయ్యపేట, జనవరి 15, మేజర్ న్యూస్ :** సంక్రాంతి సంబరాలు ముసుగులో జగ్గయ్యపేట నియోజకవర్గంలో యదేచ్ఛగా కోడిపం దాలు కాసినో పేకాట జూదం గుండాట లోనా బయట కాయ్ రాజా కాయ్ తదితర చట్ట విరుద్ధమైన అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించారు. కోడి పందాలు నిర్వహించే బరుల దగ్గర అక్కడక్కడ గొడవలు జరుగుతున్నట్లు స్థానికులు సమాచారం పోలీసులకు ఇచ్చినప్పటికీ స్పందించకపోవడం ఆశ్చర్యానికి లోనయ్యారు. కోడి పందాలు నిర్వాహకులు ఇచ్చిన మామూళ్లతో పోలీసులు 6

# జోరుగా కోడిపందాలు, పేకాట

- చేతులు మారిన కోట్లాది రూపాయలు
- మామూళ్ల మత్తులో కన్నెత్తి చూడని పోలీసులు

వివరాలు లోపలి పేజీల్లో...



## నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు



**గుడివాడ, మేజర్ న్యూస్:** నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని గుడివాడ 1 టౌన్ సిఐ కొండపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో కొందరు దొంగతనాలు, దోపిడీలు, పలు రకాల అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తించినట్లు సీఐ చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా, పోలీసు వారి జరిమానా చలాన్లు తప్పించుకునేందుకు మరికొందరు నెంబర్లు ప్లేట్లు లేకుండా వాహనాలపై తిరుగుతున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా కొన్నిసార్లు నేరస్తుల గుర్తింపుకు వాహనాల నెంబర్ ప్లేట్లు ప్రధానం భూమిక పోషిస్తాయని చెప్పారు. చలాన్లు తప్పించుకునేందుకు కొందరు, నేరాలు, అసంఘిక కార్యకలాపాలకు పాల్పడి మరికొందరు తప్పించుకునేందుకే ఇలా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై తిరుగుతున్నట్లు వివరించారు. ఇకపై ఎవరైనా నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై తిరిగితే కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## ఎమ్మెల్యే వసంత స్ఫూర్తితో మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన టీం వసంత సభ్యులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో మృ తురాలి కుటుంబానికి టీం వసంత సభ్యులు ఆర్థిక చేయూత అం దించారు. మండల కేంద్రమైన జి.కొం దూరు గ్రామానికి చెందిన మండల సుబ్బారావు (బూసిబాబు) భార్య మండల సంపూర్ణం అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న టీం వసంత సభ్యులు బుధవారం ఉదయం జి.కొండూరులో మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. షేక్ మీరా వలి, బేతపూడి చిననరసయ్య, పజ్జూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై ఈ నెల 17న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**గుడివాడ, మేజర్ న్యూస్:** రైతాంగ సమస్యలపై ఈ నెల 17న విజయవాడ ధర్నా చౌక్ లో అన్ని రైతాంగ సమైక్యలు, వామపక్షాల నేతృత్వంలో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు కోరారు. ఈ విషయమై గుడివాడ సుందరయ్య భవన్లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు 20000 ఖాతాలో జమ చేయాలని కోరారు. స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీమా పరిహారం వెంటనే చెల్లించాలని, చంద్రయ్య ముంపు నివారణకు చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని, కౌలు గుర్తింపు కార్డులు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణ గోదావరి డెల్టాల పరిధిలోని పంట కాలువలు, మురుగునీటి పారుదల కాలువలను వెంటనే ఆధునికరించాలని సూచించారు. ఈ విధంగా ప్రతి ప్రాంతంలో రైతుల ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ధర్నా తలపెట్టినట్లు చెప్పారు. రైతులు కౌలు రైతులు తోపాటు ప్రజలు పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రైతు సంఘ నాయకులు నీలం మురళీకృష్ణ రెడ్డి, సొంటి ఉమామహేశ్వరరావు, నాగినేని వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# గద్దె కా హుకుం

### మూడు సార్లు గెలిచేశాం అనే గర్వమా?
### తాను ఏం చేసిన చెల్లుతుంది అనే ధీమానా?
### అనుమతులు లేకుండానే విగ్రహాలు ఏర్పాటు
### పెచ్చుమిరిపోతున్న అక్రమాలు
### మౌనమునుల వేషంలో.. టౌన్‌ప్లానింగ్ అధికారులు





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** పది మందికి ఆదర్శంగా ఉండాల్సిన ఎమ్మెల్యే ఎందుకిలా వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉన్నమనే అహంకారామా? లేక మూడు సార్లు గెలిచేశాం అనే గర్వమా? అనేది తెలియదు కానీ.. కృష్ణలంకకు చెందిన టీడీపీ కార్యకర్తల మీదే కాదు.. సాక్ష్యాత్తు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ద్వితీయ శ్రేణి నాయకత్వంపై ఆయన దురుసు ప్రవర్తన పలువుర్నీ విస్మయానికి గురిచేస్తోంది. తూర్పులో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే అవ్వడంతో తాను ఏం చేసిన చెల్లుతుంది అనే చందంగా ప్రవర్తిస్తున్నారు స్థానిక ఎమ్మెల్యే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ఆయన గురించి చెప్పుకుంటూ పోతే చిట్టా పెద్దగానే కనిపిస్తుంది.

కట్‌చేస్తే జనవరి 18న ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని తెలుగు తమ్ముళ్లు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. అందులో భాగంగా రాణిగారితోట అనుమతులు లేకుండా ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటుకు గద్దె శ్రీకారం చుట్టారు. అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నిస్తే తూర్పు ఎమ్మెల్యే తాలుకా అంటూ టౌన్ ప్లానింగ్ అధికారులపై తెలుగు తమ్ముళ్లు ఓవర్ యాక్షన్ చేస్తున్నారు.

**అనుమతులు శూన్యం..**

ఏ పార్టీ అధికారంలో ఉంటే.. ఆ పార్టీ నేతలను దిమ్మెలను నిర్మిస్తూ విచ్చలవిడిగా నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. గత వైసీపీ హయాంలో ఆర్సీఎం స్కూల్ ఆవరణలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి దగ్గరుండి నిర్మించారు. ఆ తర్వాత కార్పొరేటర్ సత్యం అండదండలతో స్థానిక సీపీఐ నాయకుడు సంగుల పేరయ్య రాణిగారితోట మెయిన్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం, మాజీ ఎమ్మెల్యే నాసరవలి విగ్రహాలను నిర్మిస్తే, సిమెంట్ గోడౌన్ వెనుక భాగానా 18వ డివిజన్ కార్పొరేటర్ వెంకట సత్యనారాయణ అండదండలతో అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలను నిర్మించారు. ప్రస్తుతం ఏలాంటి అనుమతులు లేకుండా తూర్పు ఎమ్మెల్యే అండదండలతోనే తెలుగు తమ్ముళ్లు కూడా బరితెగించి ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటుకు భారీ దిమ్మెలను నిర్మించే పనిలో పడ్డారు. ఇందుకు తూర్పు ఎమ్మెల్యే సపోర్టు ఫుల్‌గా ఉండటంతో అందరిపై రెచ్చిపోయి వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా 17వ డివిజన్ నేతాజీ బ్రిడ్జి వద్దనుండే ఆటోస్టాండ్ పక్కనే స్థానిక జనసేన నాయకుడు గుండు రాము సమక్షంలో వంగవీటి రంగా విగ్రహం ఏర్పాటు చేసేందుకు దిమ్మెను నిర్మించారు. అటుపక్కన ఉండే మరో ఆటోస్టాండ్ వద్ద బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి స్థానిక ఎస్సీలు సన్నద్ధమవుతున్నట్లుగా సమాచారం. ఇలా పైన పేర్కొన్న ఏ విగ్రహాలకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అధికారికంగా అనుమతులు లేకపోయిన యధేచ్ఛగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అండదండలతో అక్రమాలకు పాల్పడుతూ మన్నల్ని ఎవడ్రా ఆపేది అనే చందంగా వ్యవహరిస్తుట్లు తెలుస్తోంది.

**ఒకరిని చూసి మరోకరు ..**

మౌన మునిని.. ఏమి అడిగిన సమాధానం ఉండదు. అట్లానే ఈ విధంగా అక్రమణలు జరుగుతున్న సరే.. చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం మాత్రం కళ్లకు గంతలు కట్టుకొని విధులు నిర్వర్తిస్తునట్లుగా కనిపిస్తోంది. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఇలానే చూస్తు ఊరుకుంటే మరి కొంతమంది వ్యక్తులు ముందుకోచ్చి.. ఆయా కులాలకు సంబంధించిన పెద్దల దిమ్మలను ఒకరిని చూసి మరోకరు నిర్మించుకునేందుకు ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి విషయాలలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తే మాత్రం పరిస్థితులు మరింత చేజారిపోయే అవకాశాలు ఉంటాయని పలువురు విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.







## ఎస్.ఎస్.ఆర్. చేస్తున్న కృషి నేటి సమాజానికి ఆదర్శం





### సినీ నిర్మాత ముప్పు భిక్షపతి
### ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.ను
### శాలువాతో సత్కరించిన భిక్షపతి


**అమరావతి మేజర్ న్యూస్ :** కొద్దికాలంలోనే సీనియర్ పాత్రికేయులు ఆధ్యాత్మిక సేవకులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో చేస్తూన్న కృషి అభినందనీయమని హైదరాబాదు సినీ నిర్మాత ముప్పు భిక్ష పతి చెప్పారు. బుధవారం కనుమ పండుగ సందర్భంగా ఆయన హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులుతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఇటీవల వరకు సీనియర్ పాత్రికేయులు, ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు వివిధ రంగాలలో చేసిన కృషిని తెలుసుకున్నానని, “ఎస్.ఎస్.ఆర్” “బయోగ్రఫీ” ద్వారా ఆయన పాత్రికేయుడిగా, ఆధ్యాత్మిక సేవకు లుగా, సామాజిక సేవకులుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐ.ఏ.ఎస్., ఐ.పీ.ఎస్., ఉన్నతాధికారులు, న్యాయవాదులు, డాక్టర్లు, వివిధ వర్గాల పేద ప్రజలకు ఆయన చేసిన కృషి పట్ల తాను అస్కర్థితులై నానని అధికారులు, అనధికారులు తదితరులతో మమేకమై పనిచేసిన ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు సేవా స్ఫూర్తి నేటి సమాజంలో వున్న వారికి ఆదర్శమని సినీ నిర్మాత ముప్పు భిక్షపతి కొనియాడారు.



## పారిశుద్ధ్య కార్మికులకు మిఠాయిలు పంపిణీ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ పంచాయితీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి సర్పంచ్ గోరు ముచ్చు ఉమా స్వీట్ లు పంపిణీ చేశారు. మంగళవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులు పండుగ సమయంలో కూడా తమ వృత్తి రీత్యా ధర్మాన్ని నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చేస్తున్న వారి పనితీరును పంచాయతీ కార్యాలయంలో అభినందించి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ పాలకవర్గ సభ్యులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.ఆర్. ప్రాణ దాత డాక్టర్ వంశీకి సత్కారం





**అమరావతి మేజర్ న్యూస్ :** అదొక విపత్తకర సమయం "కరోనా" కబళిస్తున్న సెకండ్ వేవ్ !.ఆసుపత్రులలో చేరిన వారు ప్రాణాలతో బయట పడి ఇంటికి చేరగలమని గ్యారంటీ లేని రోజులవి. శవాలు కూడా చూసేందుకు ధైరం చేయని కుటుంబ సభ్యులు, ఆసుపత్రుల సిబ్బంది శవాలను ఏమి చేశారో తెలియని రోజులవి ! అదే సమయంలో సీనియర్ పాత్రికేయులు, ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు హైదరాబాదు నగరంలోని బాచ్ పల్లి ఎస్.ఎల్. జి. ఆసుపత్రిలో చేరి 45 రోజులుగా ఆక్సిజన్ పై ఉండి ఎప్పుడు ఆఖరి శ్వాస వదులుతారోనని భయంతో ఎదురుచూస్తున్న బంధువులు, ఎస్.ఎస్.ఆర్. శ్రేయోభిలాషులు గంభీర వదనంతో కనపడని దుఃఖంతో "హి ఈజ్ నో మోర్" అని డాక్టర్లు చెప్పే మాటకు నిట్టూర్పులతో ఎదురు చూస్తున్న రోజులవి. ఆ సమయంలో డాక్టర్ వంశీ కృష్ణ ప్రత్యేక శ్రద్ధతో వైద్య బృందానికి తగు సూచను ఇచ్చి పేషెంట్ ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులును ప్రాణాలతో బయటకు తీసుకుని వచ్చిన రోజు అది. ! ఇక విషయానికి వస్తే ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు ను నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో మొదటి సారి డాక్టర్ వంశీ కృష్ణ చూశారు. వీరిద్దరి పరిచయం కేవలం ఒక రోజే. బాచ్ పల్లి ఎస్.ఎల్. జి. ఆసుపత్రిలో ప్రత్యేకంగా కరోనా కేసులు చూస్తున్న డాక్టర్ వంశీ కృష్ణ ఒక వార్డ్ లోకి వచ్చారు. ఒక్కసారి ఆయన తుళ్ళిపడ్డారు. తాను ఒక్క రోజు పరిచయం వున్న వారు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు అని గుర్తించారు. ఒక్కరోజు పరిచయం వున్న తాను ఆయనలో వున్న మంచితనం గుర్తించారు. అదే సమయంలో ఎస్.ఎస్.ఆర్. కుటుంబ సభ్యులు డాక్టర్ వంశీ కృష్ణతో మాట్లాడారు. ఇంకోముంది ఆయన ఎస్.ఎస్. ఆర్.ని ప్రాణాలతో బయటకు తీసుకుని రావాలని ధృడ సంకల్పం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో వున్న పలువురు రాజకీయ ప్రముఖులు ఎస్.ఎస్. ఆర్. ఆంజనేయులు పరిస్థితిపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. తన మరణం ధృవపరచుకున్న ఎస్.ఎస్.ఆర్. మాట్లాడలేని స్థితిలో తన కుటుంబ సభ్యులకు సైగల ద్వారా ధైర్యంగా తాను అంతిమ ప్రయాణానికి శిద్దంగా వున్నానని, తన గురించి విచారించవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అయితే ఎస్.ఎస్.ఆర్. శవం బయటకు వస్తుందని అనుకుంటున్న వారు ఒక్కసారి నిర్ఘాంతపడ్డారు ! ఆయన ప్రాణాలతో బయటకు రావడం చూసి "డాక్టర్ల బృందం వాట్ ఏ వండర్ " ఇట్ ఈజ్ ఎ మిరాకిల్ " అని నిట్టూర్చారు. అయితే ఎస్.ఎస్.ఆర్. కోరిక మేరకు ఆయన్ని 108 వాహనంలో ఎక్కించకుండా ఆయన కుటుంబ సభ్యులు ఇంటికి చేర్చారు. మరో రెండు నెలల వైద్య చికిత్సా ఇంటి వద్ద తీసుకున్న ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు మృత్యుంజయుడు అయినాడు.డాక్టర్ వంశీ కృష్ణని సత్కరించిన ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు బుధవారం 15 వ తేదీన నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయానికి వచ్చిన తన ప్రాణాలు కాపాడిన డాక్టర్ వంశీ కృష్ణ ను ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. డాక్టర్లు వంశీకృష్ణని ఆదర్శంగా తీసుకోవాలని, ప్రజలకు ప్రాణాలు పూసే డాక్టర్ల సేవ విలువకట్టలేమని డాక్టర్ వంశీ కృష్ణ సేవలను ఎస్.ఎస్.ఆర్. కొనియాడారు. ప్రస్తుతం ఆయన బెంగుళూరులో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీ కృష్ణ మాట్లాడుతూ తనకు ఎస్.ఎస్.ఆర్. ఎవరో తెలియదని, కానీ ఆయనతో ఒక్కరోజు పరిచయం నన్ను కట్టిపడవేసిందని ఆయన్ను ప్రాణాలతో బయటకు తీసుకుని రావాలని పేషెంట్ ఎస్.ఎస్.ఆర్. పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచినట్లు చెప్పారు. ఒక్కరోజు పరిచయంతోనే ఎస్.ఎస్.ఆర్.మంచితనం తాను గుర్తించామన్నారు. తాము వైద్యం చేస్తున్న పేషెంట్లు ఆరోగ్యంతో తిరిగి ఇంటికి చేరాలని కోరుకుంటామని, అలాగే ఎస్.ఎస్.ఆర్.ని కూడా ట్రీట్ చేశామని, ఆయన గురించి పలువురు ప్రముఖులు చేస్తున్న ఫోన్ కాల్స్ ద్వారా ఎస్.ఎస్.ఆర్. అంటే ఎవరో తెలుసుకున్నామని ఈ సందర్భంగా వంశీ కృష్ణ వెల్లడించారు. తాను చేసిన చిన్న సహాయం కూడా మరవని ఆయన ఈరోజు అవకాశం తీసుకుని తనను ఘనంగా సత్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని డాక్టర్ వంశీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరి కూడా పాల్గొన్నారు.

## తాత సీతారామయ్య మరణం వైసీపీకి తీరనిలోటు

### వైఎస్సార్సీపీ నేత డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** వైఎస్సార్సీపీ నేత సీనియర్ నేత సీతారామయ్య మరణం పార్టీకి తీరనిలోటని వైఎస్సార్సీపీ నేత డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు అన్నారు. ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నేత, మాజీ సర్పంచ్ తాతా సీతారామయ్య ఇటీవల మరణించగా వారి సతీమణి నారాయణమ్మ, కుమారుడు తాతా రాజా ఇతర కుటుంబ సభ్యులను డాక్టర్ చంద్రశేఖరరావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా తాతా సీతారామయ్య చిత్రపటానికి డాక్టర్ చంద్రశేఖరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించి ఆయన సేవలను కొనియడారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడమట సీతామహాలక్ష్మీ, కొత్తపల్లి పీఏసీఎస్ మాజీ ఛైర్పర్సన్ తాతినేని కష్ణారావు, పార్టీ నేతలు పడమట వీరకుమార్, పడమట ఫణిబాబు, తాతా శ్రీనివాసరావు, వార్డు సభ్యులు గోనెపాటి పిచ్చేశ్వరరావు, కొమ్ముకూరి శ్రీనివాసరావు, జైపాల్, మహేష్, శివాజి, శౌంఠి శ్రీనివాసరావు, మురాల గోపి, నాగరాజు, మాధవరావు, పడమట కుటుంబరావు, శౌంఠి తేజ కుమార్, పార్టీ నేతలు, కార్యకర్తలు. అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా మకర జ్యోతి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** మకర సంక్రాంతి సందర్భంగా చల్లపల్లి లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయాల్లో మకర జ్యోతి కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శబరిమలలో మకరజ్యోతి దర్శనం జరిగే సమయంలో స్థానికంగా ఆలయాల్లో కర్పూర జ్యోతిలను వెలిగించారు. స్థానిక నిమ్మలతోటలోని హరిహరపుత్ర శ్రీ అయ్యప్పస్వామి క్షేత్రంలో ఆలయ వ్యవస్థాపకులు అన్నవరపు పాండురంగారావు గురుస్వామి దంపతులు మకర జ్యోతి సందర్భంగా కర్పూరజ్యోతిని వెలిగించారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చల్లపల్లి గ్రామదేవత శ్రీ సంపటాలమ్మ తల్లి ఆలయ ఆవరణలోని శ్రీ ధర్మశాస్త్రా అయ్యప్పస్వామి ఆలయం వద్ద కర్పూర జ్యోతిని వెలిగించారు. భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.





## జన సైనికులను పరామర్శించిన తంబళ్లపల్లి రమాదేవి

**నందిగామ, జనవరి 15, మేజర్ న్యూస్ :** కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో కోడిపందాలు బరి దగ్గర జరిగిన ఘర్షణలో వీర్లపాడు మండలం జుజ్జూరు గ్రామ జనసైనికుల పై జరిగిన దాడిని జనసేన పార్టీ సమన్వయ కర్త తంబళ్ళపల్లి రమాదేవి తీవ్రంగా ఖండించారు. గాయపడి నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జుజ్జూరు గ్రామ జనసైనికులను నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గండేపల్లి గ్రామంలో జరిగిన ఘటన తీవ్రంగా ఖండించారు. ఈ దాడికి పాల్పడిన వారు ఎవరైనా సరే పోలీసు వారు వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సంక్రాంతి పండుగను సంబరంగా జరుపుకోవాలని, కానీ ఇలాంటి హింసాత్మక ఘటనలకు పాల్పడకూడదని, ఈ దాడి వెనుక ఉన్నవారు ఎవరైనా తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఆహారం వృధాను అరికట్టడానికి స్విగ్గీ, ఆర్ హెచ్ ఏ భాగస్వామ్యం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశ అగ్రగామి ఆన్ డిమాండ్ సౌకర్యాల వేదిక స్విగ్గీ ఆహార పదార్థాలు వృధాను తగ్గించే లక్ష్యంతో స్విగ్గీ సర్వ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ మేరకు ఈ ప్రచారంలో భాగంగా స్విగ్గీ ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రాబిన్ హుడ్ ఆర్మీ (ఆర్ హెచ్ ఏ) తో ఒక ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా స్విగ్గీ మార్కెట్ ప్లేస్ విభాగ హెడ్ రోహిత్ కపూర్, ఆర్ హెచ్ ఏ వ్యవస్థాపకులు నీల్ ఘోష్ మాట్లాడుతూ ఆహారం వృధాగా పోవడం తగ్గించడం, ఆ సమస్య పరిష్కరించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఉందన్నారు. ఈ భాగస్వామ్యంలో ఆర్ హెచ్ ఏ, స్విగ్గీ కలసి రెస్టారెంట్ భాగస్వాముల నుండి తక్కువ సేవలందించే కమ్యూనిటీలకు మిగులు ఆహారాన్ని పునఃపంపిణీ చేయడం ద్వారా అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. ఈ సహకారం ద్వారా, రెండు సంస్థలు 2030 నాటికి 50 మిలియన్ల భోజనాలను అందించాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయన్నారు. ఆహార పునఃపంపిణీని పునర్నిర్మించడానికి సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా స్విగ్గీ సర్వ్ ఆర్ హెచ్ ఏ భాగస్వామ్యం యొక్క పైలట్ దశ ఇప్పటికే ప్రోత్సాహకరమైన ఫలితాలను అందించిందన్నారు. 33 నగరాల్లో 2,000 కంటే ఎక్కువ భోజనాలు పునఃపంపిణీ చేయబడ్డాయని, 126 కంటే ఎక్కువ రెస్టారెంట్ భాగస్వాములు ఈ చొరవలో చేరారని చెప్పారు.

## కోరిన కోర్కెలు తీర్చే ముత్యాలమ్మ

### ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు



**అమరావతి మేజర్ న్యూస్ :** వివాహాలు కాని వారు ముత్యాలమ్మ తల్లిని దర్శించిన నెల రోజులలో వివాహాలు జరుగుతాయని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. భద్రాచలం నుండి జటాయువు సీతమ్మ తల్లి నార చీరలు ఆర వేసుకున్న ప్రాంతం, పర్ణశాల వెళ్ళే దారిలో దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి ఆలయం ఉంది. ఈ తల్లి చాల శక్తి వంతమైన, కోరిన కోర్కెలు తీర్చే ముత్యాలమ్మ తల్లిగా బాగా ప్రాచుర్యం పొందింది. వివాహాలు కాని వారు అక్కడికి వెళ్ళి దర్శనం చేసుకున్న నెల రోజులలో వివాహాలు జరుగుతాయని, మళ్ళీ మీరు అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారని ఆలయ నిర్వాహకులు చెబుతారు. అదేవిధంగా నెల రోజులు వ్యవధిలో తమ పిల్లలకు కళ్యాణాలు జరిగాయని అందుకే తాము మొక్కులు తీర్చుకుంటునట్లు భక్తులు చెప్పారు.స్వయంగా అమ్మవారి ఆలయానికి వెళ్ళి అమ్మవారిని ముట్టుకొని భక్తులు తరిస్తారు. తాము తెచ్చిన చీరె సారె స్వయంగా ముత్యాలమ్మ తల్లికి సమర్పిస్తారు. ప్రతి మంగళవారం ఇక్కడ "అన్నదానం" జరుగుతుంది. పర్ణశాల దర్శించిన భక్తులకు దుమ్ముగూడెం ముత్యాలమ్మ తల్లి ఆలయంలో మంగళవారం అన్నదానం చేస్తారు. అలాగే ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం (చిన్న అరుణాచలం)లో "నిత్యాన్నదానం" జరుగుతుంది. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు కుటుంబ సభ్యులు భద్రాచలం దర్శించిన తరువాత తరచూ ఈ రెండు దేవాలయాలను దర్శిస్తారు. అన్నదానం కూడా చేస్తారు..

## టీటీడీ ఆధ్వర్యంలో గోపూజ మహోత్సవం



**గన్నవరం, జనవరి 15, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో కనుమ పండుగ సందర్భంగా మనగుడిలో భాగంగా బుధ వారం ఉంగుటూరులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాల యం, కోదండ రామాలయం లోనూ గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటల 30 నిమిషాలకు స్థానిక భక్తులందరి చేత నిర్వాహకుడు వెలుగంటి శివాజీ గో పూజ నిర్వహించి, పండుగ ప్రాశస్త్యాన్ని, గోపూజ విశిష్ట తను బ్రహ్మ శ్రీ కలవలపల్లి బాలసుబ్రమణ్యం వివరించి భక్తులకు తీర్థప్రసాద ములను అందజేసి గోవుకు సన్మానం చేసి కనుమ పండుగను ఘనముగా చేసినారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ప్రసాద్, వెలుగంటి శివాజీ, ధనలక్ష్మి, సూర్యనారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గోరక్షణ పర్యావరణ రక్షణ



**కంచికచర్ల జనవరి 15 మేజర్ న్యూస్ :** గోరక్షణ, పర్యావరణ రక్షణ, దేశ రక్షణ కై గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ పరమపూజ్య గోఋషి దత్త శరణానంద్ స్వామీజీ చేపట్టిన గోరక్ష మహాపాదయాత్ర కంచికచర్ల చేరుకుంది. కాశ్మీర్ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దత్త శరణానంద్ స్వామీజీ చేపట్టిన ఈ మహాపాదయాత్ర కంచికచర్ల చేరుకొని శ్రీ శివ సాయి క్షేత్రంలో మంగళవారం రాత్రి బస చేశారు. పుంగనూరు ఆవుకు హైదరాబాదులో అయ్యప్ప ఇరుముడి కట్టి తనతో పాదయాత్రలో స్వామీజీ తోడ్కొని వెళ్తున్నారు. గోవు ద్వారా శబరిమలలో అయ్యప్పకు, గోసంతతిని రక్షించాలని గోవు ద్వారా స్వామికి వినతి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ 27న ప్రారంభమైన ఈ పాదయాత్ర 14 రాష్ట్రాల మీదుగా కొనసాగుతు4900 కిలోమీటర్ లను 180 రోజుల్లో ఈ ఏడాది మార్చి 27న పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గోవుత్పత్తులను వాడి గోఆధారిత వ్యవసాయం చేసి ఈ మట్టిని, మనం నివసిస్తున్న భూమిని, పర్యావరణాన్ని కాపాడి, సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించే విధంగా, గో ప్రయోజనాలను ఊరూరా తెలియచేస్తున్నట్లు తెలిపారు. దేశ ప్రజలందరూ బాగుండాలని చేస్తున్న ఈ మహా యజ్ఞంలో అందరు పాలుపంచుకోవాలని స్వామీజీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ పూజారి బ్రహ్మశ్రీ పద్మనాభన్ నంబూద్రి( పప్పా స్వామి), విశ్వ హిందూ పరిషత్ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ స్వర్ణ ఏకాంబర శర్మ, శివ సాయి క్షేత్ర పూజారి కాకాని హనుమత్ సుమన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ సాయి క్షేత్రం అయ్యప్ప దేవాలయంలో జ్యోతిదర్శనం



**కంచికచర్ల జనవరి 15 మేజర్ న్యూస్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక బైపాస్ రోడ్‌లో వేంచేసి వున్న శ్రీ శివ సాయి క్షేత్రం అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప మకర జ్యోతి దర్శనాన్ని ఘనంగా నిర్వహించారు. శబరిమలైలో అయ్యప్పలకు సంక్రాంతి పర్వదినాన దర్శనమిచ్చే మకర జ్యోతి మాదిరిగానే, మంగళవారం రాత్రి కంచికచర్ల అయ్యప్ప దేవాలయంలో జ్యోతి దర్శన సమయానికి ఇక్కడ కూడా జ్యోతి దర్శనాన్ని ఆలయ పూజారి బ్రహ్మశ్రీ పద్మనాభన్ నంబూద్రి (పప్పాస్వామి) ఏర్పాటు చేశారు. ఆలయ పై భాగంలో కర్పూరపురాసి పోసి, భక్తుల శరణు ఘోష మధ్య పప్పా స్వామి జ్యోతిని వెలిగించారు. అయ్యప్ప శరణు ఘోషతో ఆలయ పరిసరాలు మారుగాయి. వందలాదిగా భక్తులు మకర జ్యోతిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజారి పప్పా స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈపూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.



# జోరుగా కోడిపందాలు, పేకాట

## చేతులు మారిన కోట్లాది రూపాయలు

## మామూళ్ల మత్తులో కన్నెత్తి చూడని పోలీసులు





**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడ నియోజకవర్గంలో కోడిపందాలు, పేకాట, గుండాట, చిత్తులాట అటువంటి జూద క్రీడలు సంక్రాంతి పండుగ ముసుగులో 3 రోజులు విచ్చలవిడిగా కొనసాగాయి. సంక్రాంతి సాంప్ర దాయాల ముసుగులో కోడి పందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు, క్రీడలకు తెరలేపితే కేసులు పెట్టి బొక్కలో వేసి మక్కెలిరగ కొడతామని ఫీంకరించిన కాకీ స్వరాలు కాసుల మత్తులో కన్నెత్తి కూడా చూడలేదు. ఈ నెల 12వ తారీకు ఆదివారం వరకు ఇలాంటి హెచ్చరికలతోనే హడలెత్తించిన పోలీసులు పండగ మూడు రోజులు పత్తా లేకుండా పోయారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. బరికొక రేటు పెట్టి వసూళ్ల పర్వంతో భయం లేకుండా వదిలేయడంతో కోడి పందాలు, పేకాట శిబిరాలు కళకళలాడాయి.

**చేతులు మారిన కోట్లాది రూపాయలు**

గతం కన్నా మిన్నగా పండుగకు వారం, పది రోజుల ముందుగానే పెద్ద పెద్ద షామియానాలు వేసి, ఫ్లడ్ లైట్లు ఏర్పాటుచేసి పబ్లిసిటీ ఇచ్చారు. దీంతో అదురు బెదురు లేకుండా జూద క్రీడలు గత మూడు రోజులు అత్యంత వైభవముగా కొనసాగాయి. పోలీసు భయం లేకపోవడంతో కోట్లాది రూపాయలు పందాల రూపంలో చేతులు మారినట్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**కార్లు, బైక్ లకు టోకెన్లు పెట్టి మరీ వసూళ్లు**

పోలీసులకు ముందే కప్పం గట్టి పందేలు నిర్వహించ దంతో ఏ అవకాశాన్ని వదలకుండా నిర్వాహకులు వసూ ళ్లకు తెరలేపారు. చాలాచోట్లా బైకులకు 100, కార్లకు 300 చొప్పున వసూలు చేయడంతో నిర్వాహకులకు కాసు లపంట పండినట్లయ్యింది. రోడ్ల మార్జిన్లలో వాహనాలు నిలిపి పందాలకు వస్తే తాము నష్టపోతామని గ్రహించి ఆ యా ప్రాంతాలను తెలివిగా ముళ్ళకంపలతో నింపేశారు.

**శిబిరాల్లో విచ్చలవిడిగా మద్యం పరవాళ్ళు**

కోడిపందాల బరులు, పేకాట శిబిరాల వద్ద మద్యం ఏరులై పారింది. వీటితోపాటు బిర్యానీ పాయింట్లు, చిరుతిండ్ల వ్యాపార స్థాళ్లు, ఐస్ క్రీమ్, సోడా కూల్డ్రింకుల బళ్ళు ఇలా ప్రతిదానికి ఒక్కో రేటు పెట్టి నిర్వాహకులు కాసుల పంట పండించుకున్నారు. గుడివాడ తో పాటు గ్రామీణ మండలం, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో అత్యధిక జనాభా ఉన్న పెద్దపెద్ద గ్రామాల్లో బరులు ఏర్పాటు చేయించి, రాజకీయ దళారులు, కాకీలు సైతం జేబులు నింపుకోవడం ఈసారి సంక్రాంత్రి స్పెషల్.

## పామర్రులో కోడిపందాల పేరుతో.. విచ్చలవిడిగా కోతముక్క, జూద క్రీడలు

### కోడిపందాల బరుల వద్ద యథేచ్ఛగా అధిక ధరలకు మద్యం విక్రయాలు

### కన్నెత్తి చూడని పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు



**పామర్రు జనవరి 15 మేజర్ న్యూస్ :** సంక్రాంతి సంప్రదాయాల పేరిట పామర్రు నియోజకవర్గంలో జోరుగా కోడిపందాలు, కోతముక్, గుండాట లు సాగుతున్నా అధికారులు ఎవరూ కనీసం కన్నెత్తి చూడకపోవడం విశేషం. జిల్లా కలెక్టర్, ఎస్పీ స్థాయిలో కోడిపందాలు ఎక్కడ జరగనివ్వమని హెచ్చరికలు జారీచేసినా, క్రింది స్థాయిలో అధికారులు పలుసార్లు ప్రకటనలు చేసినా పండుగ మూడు రోజులు మాత్రం ఎవరు బరుల వైపు కన్నెత్తి చూడకపోవడంతో విచ్చలవిడిగా జూద క్రీడలు సాగాయి. కోడిపందాల బరులలో పందాలతో పాటు జూదం, మద్యం విచ్చలవిడిగా నడిచాయి. ఎక్కడా బెల్ట్ షాపులు ఉండవని, మద్యం లైసెన్స్ దుకాణాలలో మాత్రమే అమ్మాలని అధికారుల ప్రకటనలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయి. కోడిపందాల బరుల వద్ద పెద్ద ఎత్తున విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం. లక్షలాది రూపాయలు పందాల రూపంలో చేతులు మారినా వందల కోళ్ళు బరిలో రక్తం ఓడినా ఎవరూ చూడకపోవటంతో ప్రజలు అధికారుల చేసిన ప్రకటనల పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఆర్భాటం కేవలం ప్రకటనలకే పరిమితమై పెద్ద మొత్తంలో చేతులు మారడంతో కోడిపందాల బరుల వైపు చూడలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని రెండు నుండి నాలుగు వరకు కోడిపందాల బరులు విచ్చలవిడిగా సాగాయి. భోగి పండుగ ముందు రోజు పోలీసులు కోడిపందాల బరుల వద్దకు వచ్చి హడావుడి చేసినా తర్వాత పండుగ మూడు రోజులు మాత్రం కనీసం కన్నెత్తి కూడా చూడకపోవటంతో వారిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలుచోట్ల కోడిపందాల బరులలో ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్స్ నం నిర్వాహకులు పెట్టి ఎక్కువ పందాలు గెలిచిన వారికి వాటిని బహుమతిగా ఇచ్చారు. దీంతో గెలిచినవారు డబ్బులతోపాటు బుల్లెట్లు కూడా రావడంతో ఆనందంగా ఉండగా, ఓడిన వారు విచారంతో ప్రేమగా పెంచుకున్న కోళ్ళను సైతం వదులుకొని విచారంతో వెళ్లాల్సి వచ్చింది. కొన్ని పందాలలో బరుల వద్ద రాత్రిపూట అర్ధరాత్రి వరకు తెల్లవారుజాము వరకు పేకాట నడుస్తున్నా అధికారులు ఎవరూ కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో విచ్చలవిడిగా పండుగ మూడు రోజులు జూద క్రీడలు నిర్విఘ్నంగా సాగాయి.

**వెలివోలులో జోరుగా కోడిపందాలు..జూదాలు**

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** సంక్రాంతి సందర్భంగా చల్లపల్లి మండలం వెలివోలులో కోడిపందాలు, జూదాలు జోరుగా సాగాయి. వెలివోలు వంతెన దాటిన తర్వాత కరకట్ట దిగువన పెద్ద ఎత్తున బరులు ఏర్పాటుచేయటంతో సోమవారమే పందాలు ప్రారంభమై బుధవారం వరకూ సాగాయి. కోడిపందాలు ఒక్కటే కాకుండా జూదక్రీడలు సైతం ఏర్పాటుచేయటంతో ఆ ప్రాంతం పందెం రాయుళ్లు, జూదరులతో సందడిగా మారింది. కోడిపందాలతో పాటు పేకాట, చిత్తులాట, లోనా..బయటా వంటి జూద క్రీడలు సాగాయి. దీంతో పందెం రాయుళ్లు పెద్ద ఎత్తున బరులుతీరారు.









## మారుతీప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త, వితరణశీలి, కోనేరు వెంక ట్రామయ్య ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కోనేరు మారుతీప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన మిత్రులు, చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని వారి మిత్రబృందం స్థానిక సీయోను అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, తొట్టెంపూడి మల్లి, అంబటి భువనేశ్వరరావు, బుల్లా కిషోర్ తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాని మేనకోడళ్లు ఆశ్రమ నిర్వహణకు ఐదు వేల రూపాయలు వితరణగా అందించారు.

## అగ్ని ప్రమాద బాధితులను దాతల సహాయం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాద బాధితులకు దాతలు సాయమందించారు. చల్లపల్లి మండలం మంగళాపురంలో జడ్పీ హైస్కూల్ వెనుక ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన గౌరిపర్తి శ్రీనివాసరావు - సుబ్బరావమ్మ కుటుంబం నివసించే పూరిల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. బాధితులను బుధవారం రెడ్ క్రాస్ ప్రతినిధులు పరామర్శించారు. రెడ్ క్రాస్ జిల్లా శాఖ సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చల్లపల్లి సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో వంట పాత్రలు, హెవీ టార్పాలిన్, బియ్యం, నిత్యావసర సరుకులు అందచేశారు. గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ సహకారంతో సమితి సభ్యులు చీరలు, దుప్పట్లు, లుంగీలు అందచేశారు. రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ఛైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, డీఆర్ఓ కార్యాలయ సీసీ తూము వెంకటేశ్వరరావు, చల్లపల్లి మండల ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, రెడ్ క్రాస్ చల్లపల్లి సబ్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు పేరం మధుసూధన రెడ్డి, ట్రెజరర్ ఎండీ.ఏ.కే.జిలాని, ప్రతినిధులు ఆకురాతి హరిప్రసాద్, పెనుమూడి శ్రీనివాసరావు, షేక్ ఎజాజ్ అహమద్ పాల్గొన్నారు.

## గోగినేనిపాలెం జడ్పీ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఘంటసాల మండలం గోగినేనిపాలెం జడ్పీ హైస్కూల్లో 1983 నుంచి 88 సంవత్సరాలలో 6 నుంచి 10 తరగతులు చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. స్థానికంగా ఉండేవారితో పాటుగా వృత్తిరీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు సైతం కుటుంబ సభ్యులతోసహా కలసి తరలివచ్చారు. అందరూ ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకుంటూ పాఠశాలలో కలియతిరుగుతూ మధుర స్మృతులు నెమరవేసుకున్నారు. ఆ నాటి గురువులు గుత్తికొండ సీతారామయ్య, గుత్తికొండ సుభాష్ చంద్రబోస్, పరాశరం సీతారామాచార్యులు, గుత్తికొండ' రామ్మోహనరావు, దాసరి ప్రభాకరరావు, ముప్ప వరపు రంగాచార్యులు, కళ్లేపల్లి పోతురాజులతో పాటు హైస్కూల్ ప్రస్తుత హెచ్ఎం తమ్మన వేణుగోపాలరావులను సంప్రదాయ బద్ధంగా కాళ్లు కడిగి పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. తమవంతుగా హైస్కూల్ గ్రౌండ్ అభివృద్ధి చేశామని, త్వరలోనే పాఠశాల భౌతిక అవసరాలను గుర్తించామనీ, మరో నెల రోజుల్లో కార్యాచరణ రూపొందించి అందిస్తామని పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు తెలిపారు.

# సాంప్రదాయ ముసుగులో జూద క్రీడాలు

## చేతులు మారిన కోట్లాది రూపాయలు

## బరి తెగించి కోడికి కత్తి కట్టి జూదం

## అధికార ప్రతిపక్ష అనుచరులే నిర్వాహకులు

## పోలీసుల ఆదేశాలు బేఖాతర్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ప్రధాన గ్రామాలు జూధ క్రీడలకు అడ్డాగా మారాయి. గతంలో ఎన్నడూ లేని విధముగా పోలీసుల పరిమిషన్ లతో జూద క్రీడలకు తెర లేపారు. అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతల ముఖ్య అనుచరులే బరి తెగించారు. నియోజకవర్గం లోని ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి, అవనిగడ్డ ,నాగాయలంక, కోడూరు ప్రధాన గ్రామాలతో పాటు మారుమూల గ్రామాల సైతం జూద క్రీడలకు నిలయంగా మారాయి. ఒకప్పుడు గోదావరి జిల్లాలకు మాత్రమే పరిమితమైన జూద క్రీడలు నేడు మారుమూల గ్రామాలకు సైతం పాకింది. కోడిపందాల బరులు వద్ద నిర్వాహకులు ప్రత్యేకంగా మూడు ముక్కలాట, గుండాట, కోత ముక్క, లాటరీ, చిత్తులాట వంటి జూద క్రీడల నిర్వహణకులు ఏర్పాటు చేశారు. రెండు రోజులపాటు పోలీసులు కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేసిన పోలీసు రెవెన్యూ వారి మాటలను ఖద్దరు చొక్కా మాటలు పక్కకు తోసేసాయి. బరితెగించిన నేతలు, పందెం రాయుళ్లు బరులు సిద్ధం చేసి జూద క్రీడలను ఆడించారు. ప్రత్యేకంగా వీఐపీ గేలరీ తో పాటు సామాన్య ప్రజలు కూడా ఆడుకునే విధంగా బరులు సిద్ధం చేసి మందు ముక్కలు అక్కడే ఏర్పాటు చేశారు జూదాలు నిర్వహించేందుకు జూద రాయుళ్లు దగ్గర నుండి పెద్ద ఎత్తున అడ్వాన్సులు నిర్వహణ తీసుకున్నారు. బరులు వద్ద మద్యం అమ్ముకునేందుకు వేలంపాటలు సైతం నిర్వహించగా ఎక్సైజ్ అధికారులకు తెలిసి కూడా అటువైపు కన్నెత్తి చూడలేదు. వీటితోపాటు బిర్యానీల పాయింటు చిత్తులాట కోత ముక్క అటువంటి వారికి వేలం నిర్వహించి పాట దక్కించుకున్న వారికి అధికారాలు ఇచ్చారు. ఏది ఏమైనా నియోజకవర్గంలో జూద క్రీడలకు ఖాకి వర్సెస్ ఖద్దరు గా మారాయి. దీనితో ప్రధాన గ్రామాలతో పాటు మారుమూల గ్రామాల సైతం జూడ క్రీడలు పూర్తిస్థాయిలో నిర్వహించేలా ముందుగానే నాయకులు సిద్ధం చేసుకున్నారు. ముందుగా ఖాకీలు కోడి పందాలు జూడ క్రీడలకు అనుమతులు లేవని ప్రచారం చేసిన పోలీసులు నాయకుల అనుచరులు మాత్రం సిద్ధం చేస్తే ఆదివారం ఉదయం పోలీసులు టెంట్లు పీకేసి బరుల ను చిందర వందర గా చేసినప్పటికీ వెనక్కి తగ్గేది లేదంటూ నేతలు అప్పటికి అప్పుడే బరుల ను సిద్ధం చేశారు నియోజకవర్గం లోని 6 మండలాలలో వైసిపి జనసేన టిడిపి నేతలకు ప్రధాన జూద క్రీడలు నిర్వహించేందుకు అనుమతులు ఇవ్వడంతో నిర్వాహకులు ఏ విధమైన ఘర్షణలకు తావు ఇవ్వకుండా ప్రశాంతంగా జూడ క్రీడలను నిర్వహించారు. దీనితో వేలాదిగా కోడిపుంజులు యుద్ధభూమిలోనే వీర మరణం చెందగా కోట్లాది రూపాయలు చేతులు మారాయి. గెలుపొందిన వారు ఆనందాలతో కేరింతల కొట్టగా ఓడినవారు మొఖాన నెత్తురు చుక్క లేక దిగాలుగా ఇంటి మొహం పట్టారు. గ్రామీణ ప్రాంతాలలో ఒకరు ఇద్దరిని కోడి పందాలు నిర్వహిస్తున్నారు అంటూ అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి పోలీసులు వారు చేతులు దులుపుకోవడం కూడా ఆనవాయితీ గానేవస్తుంది పోలీసులు భోగి పండగ ముందు చేసిన హడావుడి తర్వాత మచ్చుకు అయినా కనిపించలేదు ఇది ప్రతి సంవత్సరం జరిగే తంతే అని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

# సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరంగం

(మొదటిపేజీ తరువాయి)



అటువైపు కూడా కన్నెత్తి చూసిన దాఖలాలు లేనట్లు పలువురు ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో నిర్వహించిన అన్ని అసాంఘిక కార్యకలాపాలకు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ లూపాయికారక ఒప్పందాలు కుదుర్చుకుని అనధికార కంగా అనుమతులు ఇచ్చినట్లు వినికిడి. షేర్ మొహమ్మద్ పేట క్రాస్ రోడ్ లో నిర్వహించిన కోడిపందాల దగ్గర మంగళవారం కొంత తోపులాట జరిగింది. ఆ గొడవను మనసులో పెట్టుకొని ఇరు వర్గాల వారు బుధవారం గొడ వకు దిగారు. సమాచారం తెలుసుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ హడావుడిగా వచ్చి గొడవకు సంబంధంలేని వ్యక్తి పై విచక్షణారహితంగా కొట్టడంతో ఆ వ్యక్తికి బలమైన గాయం కావడంతో అపస్మారక స్థితిలో వెళ్లిపోవడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించినట్లు స్థానికులు తెలిపారు. న్యూస్ కవరేజ్ కోసం వచ్చిన మీడియాపై కూడా సర్కిల్ ఇన్స్పెక్టర్ అసభ్యకరంగా ప్రవర్తించారని కొందరు తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ తీరుపట్ల స్థానికులు ఆందోళన చేయటంతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం ఏర్పడింది. ఈ విధంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరంగం సృష్టించారు అని ఆయన తీరుపట్ల స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు.



# కనుమరుగు అవుతున్న సంక్రాంతి ప్రాముఖ్యత








**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాను రాను గ్రామాల్లో సైతం సంక్రాంతి ప్రత్యేకతలు కనుమరుగైపోతున్నాయి. నేటి తరానికి సంక్రాంతి ప్రాధాన్యతను ప్రాముఖ్యతను తెలియజేసే వారు కరువైపోయారు. నేటి యువత సంక్రాంతి సంబరాలను సెల్ ఫోన్లు చూసుకోవడానికి అలవాటు పడి ఇళ్ళకే పరిమితమైపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఇంటిముందు గొబ్బెమ్మలు పెట్టేవారు లేక వాకిళ్లు బోసి పోతున్నాయి. తెలుగువారు పెద్ద పండుగ అని ముద్దుగా పిలుచుకునే పండుగ సంక్రాంతి ఈ పండుగ రోజుల్లో తెలుగు లోగిలిల్లు కుటుంబ సభ్యులతోనూ కొత్త అల్లుళ్లతోనూ బందుమిత్రులతోనూ కళకళలాడుతూ సంక్రాంతి పండుగ ప్రతి ఎంత కనిపించేది. నేడు ఆ పండుగ విశిష్టత ప్రాముఖ్యత కనుమరుగవుతుంది. సంక్రాంతి నెల పట్టిన దగ్గర నుండి కనిపించే హరిదాసులు నేడు కనుమరుకైపోయారు. గంగిరెద్దులాడించేవారు అక్కడక్కడ కనిపిస్తున్నారు తప్ప గంగారెద్దు ఆటలు అసలు లేవు. చివరకు సంక్రాంతి అంటే జూద క్రీడలుగా మారిపోయింది. ఒకప్పుడు సంక్రాంతి అంటే ఇంటిళ్లపాది పిండి వంటలు తయారు చేసుకోవడంలో నిమగ్నమై 10 రోజులు ముందుగానే వంటలకు కావలసిన సామాగ్రిని సిద్ధం చేసుకునేవారు ప్రస్తుతం స్వీట్ షాపు, స్వగృహ ఫుడ్స్ నుండి ఆర్డర్లు పెట్టుకోవడం ఆనవాయితీగా మారింది. దీంతో నేటి పిల్లలకు వాటి గురించి తెలియకుండా పోతుంది.పండుగ విశిష్టత ఏమిటి అంటే సంక్రాంతి రోజున సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడు మకర సంక్రమణ జరిగింది గనుక దీనిని మనము మకర సంక్రాంతి అని పిలుస్తారు సంక్రాంతి పండుగ తరచుగా జనవరి 14 15 తేదీలలో వస్తుంది సంక్రాంతి ముందు రోజు వచ్చే పండుగ భోగి సంక్రాంతి తరువాత కనుమ పండుగ తరువాత ముక్కనుమ జరుపుకుంటారు.గతంలో నెలరోజుల ముందు నుండి పండగ హడావుడి మొదలై ప్రతి ఇంటి ముందు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో స్వాగతం పలుకుతాయి. వేకువజామునే హరినామ సంకీర్తన తో హరిదాసులు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు భక్తి మార్గంతో పాటు దాన గుణాన్ని అలవాటు చేసేవారు .గంగిరెద్దులు, కోడిపందాలు, ఎడ్ల పందాలు సరేసరి ఒక్క మాటలో చెప్పాలి అంటే మన తెలుగు సాంప్రదాయం మొత్తం ఈ పండుగలోనే ప్రతిబింబిస్తుంది. మిగతా రోజులు ఎక్కడ ఉన్నా సరే ఈ పండుగ సమయానికి ఎక్కడెక్కడ ఉన్నవారు సైతం సొంత గ్రామాలకు తరలి రావాల్సిందే. పిండి వంటలు తయారీకి పండుగకు పది రోజులు ముందు నుంచే మొదలయ్యి అరిసెలు, చెక్కినాలు, మిఠాయిలు కారప్పూస, కజ్జికాయలు వంటి సాంప్రదాయ వంటకాలను తయారు చేస్తూ పిల్లలకు నేర్పించేవారు ఈ సమయంలోనే పంట మొత్తం రైతులకు చేతికి వస్తుంది దీనితో ఏ పండుగకు అయినా ఖర్చుకి వెనకాడుతారేమో కానీ సంక్రాంతికి మాత్రం ఖర్చుకు వెనకాడరు. ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు కొనుక్కుంటారు. అలాగే సంక్రాంతికి గాలిపటాలు ఎగరేస్తూ గాలిపటాల పండుగ అని కూడా అంటారు. సంక్రాంతి రోజున వేకువజామునే నిద్రలేచి స్థానాల ఆచరించి తెలుగింటి ఆడపడుచులు వాకిట్లో సింగారంతో ముగ్గులు పెడుతూ ఉంటే పెద్దవారు ఇంటికి తోరణాలు అలంకరిస్తూ ఉంటారు గారెలు బూరెలు మొదలైన పిండి వంటలను ఆరగించి పనివారికి రజకులకు పక్కింటి వారికి తాము వండుకున్న పిండి వంటలను రుచి చూపిస్తారు కొత్త అల్లుళ్లకు ఈ పండుగ మరి ప్రత్యేకం ఎక్కడున్నా సరే భార్యతో అత్తారింటికి వెళ్లడం పితృదేవతలకు ఈ రోజున పితృ తర్పణాలను సమర్పిస్తారు ఈ పండుగ ఒక ఎత్తు అయితే ముందు వెనుక వచ్చే పండుగలు మరో ఎత్తు కనుమ ముందు భోగి పండుగ ప్రత్యేకత సంక్రాంతి ముందు రోజు వచ్చే పండుగ ఈరోజున అందరూ కూడా వేకుజామునే నిద్రలేచి ఇంటిలో ఉన్న పాత సామాను ఆవు పేడతో చేసిన పిడకలు మొదలైన వాటితో భోగిమంటలు వేస్తారు సాయంత్రం సమయంలో చక్కగా అలంకరించి బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తారు చంటి పిల్లలు ఉన్నవారు భోగి పళ్ళు పోసి ముత్తయిదువులందరికి వాటిని పంచుతారు వీటిని బోగి పళ్ళ అని కూడా అంటారు. ఇక కనుమ పండుగ సంక్రాంతి పండుగ మరుసటి రోజు వస్తుంది. ఆరోజున ప్రతి ఒక్కరూ పశువులకు పూజలు చేస్తారు. గంగిరెద్దు మేళం వారు గంగిరెద్దులను చక్కగా అలంకరించి ప్రతి ఇంటికి వెళ్లి అయ్యవారికి దండం బెట్టు అమ్మవారికి దండం పెట్టు అంటూ సన్నాయి వాయిద్యం వహిస్తూ గంగిరెద్దులచే లయబద్దంగా నృత్యం చేస్తూ ఆ ఇంటి వారు ఇచ్చే కానుకలను స్వీకరిస్తారు. కనుమ పండుగ రోజు తర్వాత వచ్చేది ముక్కనుము మాంసాహారం మినప గారెలు వండుకొని ఆరగిస్తారు. ముచ్చటైన మూడు రోజులు పండుగకు తెలుగు లోగిళ్లు కళకళలాడతాయి. ఇది సంక్రాంతి పండుగ విశిష్టత నేడు గ్రామీణ ప్రాంతాల్లో సైతం సాంప్రదాయ సంక్రాంతి పండుగ మచ్చుకైనా కానరావడం లేదు.

# సంక్రాంతి సందర్బంగా గొర్రె పొట్టేలు పోటీలు





**చంద్రపాడు, జనవరి 15, మేజర్ న్యూస్:** చంద్రపాడు లో గొర్రె పోటేల్ పందాల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో బహుమతులు ప్రకటించారు 4 గురికి గెలుపొందిన విజేతలకు నగదు,మెంటోలు అందజేశారు. మొదటి బహుమతి కి దాసరి ఏసుప్రభు 10000వేలరూపాయాలు.గెలిచిన వారికి అందజేశారు.రెండవ బహుమతి విజేతకు 8000వేలు మండల పార్టీ,మూడవ బహుమతి 6000 మండల పార్టీ అందజేశారు. గొర్రెల ప్రదర్శన రైతులకు ప్రజలకు ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మండల అధ్యక్షులు మేకల సుధాకర్, ఉన్నాం నరసింహారావు, దాసరి ఏసుప్రభు, బొందల రామకృష్ణ, దుద్దుకూరు శ్రీను, పూజల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగ్గన్న తోటలో జరిగే ప్రభల తీర్థం రాష్ట్ర పండుగగా మార్చాలి





**అమరావతి, మేజర్ న్యూస్ :** ప్రతీ సంవత్సరం కనుమ నాడు జరిగే ప్రబల తీర్థం అనేది 400 ఏళ్ల నాటి ప్రాచీనమైన పండుగ ముఖ్యంగా జగ్గన్న తోటలో జరిగే ప్రభల తీర్థం వీక్షించడానికి కొన్ని లక్షల మంది ప్రజలు అనేక జిల్లాల నుండి వస్తుంటారు. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు అమలాపురం ఎంపీ గంటి హరీష్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ చైర్పర్సన్ తేజస్వి పొడపాటి హాజరవ్వడం జరిగింది. దీనిని రాష్ట్ర పండుగగా మార్చడానికి తగిన ప్రయత్నాలు చేయమని వినతిపత్రాన్ని ఉత్సవ కమిటీ తేజస్వికి అందించారు. ఇటువంటి వేడుకలు కచ్చితంగా రాష్ట్రానికి చాలా ముఖ్యమైనవని వాటిని గుర్తించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి అదేవిధంగా సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వద్దకు ఈ వినతిని తీసుకువెళ్లి రాష్ట్ర పండుగ మార్చేందుకు కృషి చేస్తానని తేజస్వి తెలియజేశారు.





## సుప్రీంకోర్టులో చంద్రబాబుకు ఊరట

**అమరావతి, మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఊరట లభించింది. స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ ఫైల్ చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి కోర్టుకు వెల్లడించారు. ఛార్జిషీట్ దాఖలు చేసినందున బెయిల్ రద్దు పిటిషన్‌లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం పేర్కొంది. గత ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అవసరం అయిన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు సూచించింది. 2023 నవంబరులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని ఇంటర్‌లోకేటరీ అప్లికేషన్ దాఖలు చేసిన స్వర్ణాంధ్ర పత్రిక విలేకరి బాల గంగాధర్ తిలక్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరెవరు..? మీకేం సంబంధం..? పిల్ దాఖలు చేయడానికి ఉన్న అర్హత ఏంటి..? అని ప్రశ్నించింది. బెయిల్ వ్యవహారాల్లో మూడో వ్యక్తి (థర్డ్ పార్టీ) ఎందుకు ఉంటారని ధర్మాసనం నిలదీసింది. సంబంధం లేని బెయిల్ వ్యవహారాల్లో పిటిషన్ ఎలా వేస్తారని జస్టిస్ బేలా త్రివేది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఇంకోసారి జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని విలేకరిని ధర్మాసనం హెచ్చరించింది. ఈ ఇంటర్‌లోకేటరీ అప్లికేషన్‌ను డిస్మిస్ చేసింది.

## కనుమ పండుగ సందర్భంగా గోసేవలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, మేజర్ న్యూస్ :** కుటుంబ సమేతంగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నిమ్మాడలో గోవులకు పూజలు చేసిన మంత్రి అచ్చెన్నాయుడు. రైతులకు వ్యవసాయంలో చేదోడుగా ఉంటున్న పశు సంపద దైవంతో సమానం. ఎన్డీయే ప్రభుత్వంలో పశు సంపద పరిరక్షణ కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్న మంత్రి అచ్చెన్నాయుడు. రాష్ట్ర వ్యాప్తంగా పశువులకు మినీ గోకులం షెడ్ల నిర్మాణాలు, పశు గ్రాస క్షేత్రాలకు రాయితీ వంటి కార్యక్రమాలు తిరిగి ప్రారంభించామన్న మంత్రి అచ్చెన్నాయుడు. ముందుముందు రాష్ట్ర వ్యాప్తంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి, పశు సంపద పరిరక్షణకు, గొర్రెలు, మేకల పెంపకం దారులకు ఉపయోగపడే విధంగా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## జర్నలిస్టు, రాజకీయ విశ్లేషకులు గోశాల ప్రసాద్ మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**అమరావతి మేజర్ న్యూస్:** రాజకీయ విశ్లేషకులు గోశాల ప్రసాద్ మృతిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాలు జర్నలిస్టుగా, రాజకీయ విశ్లేషకునిగా ప్రసాద్ ఎంతో పేరు తెచ్చుకున్నారని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనపై ధైర్యంగా గళమెత్తి అన్ని వర్గాల మన్ననలు పొందారని అన్నారు. రాజకీయ పరిణామాలపై టీవీ చర్చల్లో లోతైన విశ్లేషణతో ప్రజాపక్షాన పనిచేశారని, తనదైన ముద్ర వేశారని చంద్రబాబు అన్నారు. నిత్యం తన విశ్లేషణలతో, రాతలతో సమాజ హితం కోసం పనిచేసిన ప్రసాద్ మృతి తనకు తీవ్ర విచారం కలిగించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన సిఎం...వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి**

సీనియర్ జర్నలిస్ట్,దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వెలువడుతున్న ఆరాధన పత్రిక సంపాదకులు గోశాల ప్రసాద్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాను. ఆంధ్రప్రభ దినపత్రికలో జర్నలిస్టు గా సుదీర్ఘకాలం పని చేసి వివిధ మీడియా సంస్థలు,ఛానల్ లలో విశ్లేషకుడు గా పనిచేసిన అపారమైన అనుభవం గల జర్నలిస్ట్ ప్రసాద్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడుని కోరుకుంటూ ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తున్నాను.

**రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు**

సీనియర్ పాత్రికేయులు, దేవాదాయ ధర్మదాయ శాఖ నేతృత్వంలోని ఆరాధన పత్రిక సంపాదకులు గోశాల ప్రసాద్ మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పాత్రికేయులుగా సుదీర్ఘ కాలం పని చేసిన ప్రసాద్ సమాజ హితం కోసం కృషి చేశారన్నారు. ప్రసాద్ కుటుంబసభ్యులకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రగాఢ సానుభూతిని తెలియశారు.

**సీనియర్ పాత్రికేయులు గోశాల ప్రసాద్ మృతి పట్ల పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దిగ్భ్రాంతి**

నాలుగు దశాబ్దాలుగా జర్నలిస్టుగా గోశాల ప్రసాద్ సమాజ హితం కోసం కృషి చేశారన్న మంత్రి దేవాదాయ ధర్మదాయ శాఖ నేతృత్వంలోని ఆరాధన పత్రికకు సంపాదకుడిగా ఆయన అందించిన సేవలను మంత్రి గుర్తు చేశారు. గోశాల ప్రసాద్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియజేశారు.

**రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

జర్నలిస్టు గోశాల ప్రసాద్ మృతి పత్రికా లోకానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సమాజ హితమే, తన హితంగా పాటుపడిన వ్యక్తి గోశాల ప్రసాద్.ఆయన రాతలు నిత్యం సజీవంగా ఉంటాయి, వాటికి మరణం లేదు. అప్రజాస్వామిక పాలనపై గళమెత్తిన కలం ఆయనకే చెల్లింది.

**విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**

సీనియర్ పాత్రికేయులు, రాజకీయ విశ్లేషకులు గోశాల ప్రసాద్ మృతిపట్ల విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం తెలియజేశారు. వారి మృతి దిగ్భ్రాంతికి గురిచేసింది. నాలుగు దశాబ్దాలుగా వివిధ దినపత్రికల్లో పనిచేసిన ప్రసాద్ గారు అందరికీ సుపరిచితులు. టీవీ చర్చా కార్యక్రమాల్లో పాల్గొని తనదైన విశ్లేషణలతో గత ప్రభుత్వ విధ్వంస విధానాలను తీవ్రంగా నిరసించారు. ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యున్నతికి కృషిచేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి. కుటుంబ సభ్యులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆర్ఎంపీ వైద్యులు పేర్ని మధుసూదనరావును పరామర్శించిన సింహాద్రి చంద్రశేఖర్ రావు



**చల్లపల్లి జనవరి 15 మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ సింహాద్రి చంద్రశేఖర రావు చల్లపల్లికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు పేర్ని మధుసూదనరావు కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. వీరి మాతృమూర్తి భోగేశ్వరమ్మ (80) కొన్ని రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. భోగేశ్వరమ్మ చిత్రపటం వద్ద పుష్పాలతో చంద్రశేఖర రావు ఘనంగా నివాళు లర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెనిగళ్ల తారక జగదీష్, మిరియాల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# మాయావతి జీవితం బహుజనులకు ఆదర్శం



## బచ్చలకూర పుష్ప రాజు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ విజయవాడ సిటీ కమిటీ కన్వీనర్ పీ.డానియల్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బుధవారం జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న బచ్చలకూర పుష్ప రాజు బర్తడే కేక్ ని కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక నిరుపేద దళిత కుటుంబంలో పుట్టినటువంటి మాయావతి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మాన్యశ్రీ కాన్సిరాం నాయకత్వంలో బహుజన ఉద్యమంలో చేరి, అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని, అంచలంచెలుగా ఎదిగి, జాతీయ అధ్యక్షురాలు పదవి చేపట్టడమే కాకుండా, భారతదేశంలో అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేశారని, ఆమె పాలనాకాలంలో అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టారని, భూమి పంపిణీ, ఉచిత విద్య వైద్యం నిరుపేద వర్గాలకు అందించడం ద్వారా, అవినీతి రహిత పరిపాలన అందించడం ద్వారా, దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పనిచేయడం ద్వారా ఆమె గొప్ప నాయకురాలుగా, పరిపాలన దక్షురాలిగా తనను తాను నిరూపించుకున్నారని, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి, ఈ దేశ బహుజనులకు అధికారాన్ని అందించటం కోసం తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి బహుజన ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్నారని, ఆమె జీవితం బహుజనులకు స్ఫూర్తిదాయకమని, ఆదర్శమని,ఆమె నాయకత్వాన్ని బలపరుస్తూ బహుజన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనిపుష్ప రాజ్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జిదొండపాటి శామ్యూల్ కుమార్, విజయవాడ సిటీ నాయకులుఉడుముల బుజ్జి,కె వి కోటేశ్వరరావు ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి నందిగాం రామ్మోహన్రావు, మైలవరం నియోజకవర్గ నాయకులు కోటేశ్వరరావు, బహుజన విద్యార్థి సంఘం నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన సిఐ వైవిఎల్ నాయుడు





**నందిగామ, జనవరి 15, మేజర్ న్యూస్:** మండలంలోని మునగచర్ల గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు.ఆటల పోటీలు ప్రజలను ఆకట్టుకున్నాయి. పిల్లలతో నృత్యాలు మునగచర్ల గ్రామంలో నూతన శోభ సంతరించుకుంది. ఉపాధ్యాయులు, నాయకులు సంక్రాంతి విశిష్టతను గురించి ప్రజలకు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై వి ఎల్ నాయుడు చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు బహుమతులు బహుకరించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వైవిఎల్ నాయుడుకు సెల్వాతో కమిటీ వారి చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహయ్య, సీనియర్ నాయకుడు కొల్లూరు నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అశోక్, కమిటీ సభ్యులు చిరుమామిళ్ల సుజాత, పంగులూరి వెంకట్రావు, గంటా కృష్ణ, అధ్యక్షులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, పెమ్మసాని రమేష్, గంట శ్రీనివాసరావు, బ్రహ్మయ్య, నాయకులు కే నాగేశ్వరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, గంటా నవీన్,రవీంద్ర ప్రసాదు, సంద్ర ప్రసాదు, నల్లజాల నాగేశ్వరరావు, దిగుమతి బుచ్చయ్య, పెమ్మసాని రంగారావు, గంటా వెంకట్రావు, నలజాల శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, రాంబాబు మగంట.నాగేశ్వరరావు, అభిమానులు పిల్లలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి దినపత్రిక సూర్య డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన,ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంచి క్వాలిటీతో సూర్య దిన పత్రిక డైరీస్, కేలండర్లు విడుదల చేసిన సూర్య యాజమాన్యాన్ని హైదరాబాద్ జీడిమెట్ల సావిత్రో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఎంటర్ ప్రైసెస్ ప్రైవేటు లిమిటెడ్ యజమాని, సామాజిక సేవకులు పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్ అభినందించారు. సోమవారం భోగి పండుగ రోజున సాయంత్రం 6.30 గంటలకు సూర్య డైరీలు, క్యాలెండర్లు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు, ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు అధ్యక్షతన ఒక సమావేశం జరిగింది. ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు మాట్లాడుతూ సమాజంలో ప్రజలతో సంబంధం వున్న డాక్టర్స్, అడ్వకేట్స్, ఇతర వర్గాల వారు సమాజ సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. డాక్టర్ వాసిరెడ్డి నరసింహారావు, డాక్టర్ వంశీ, మదన నవీన్ రెడ్డి, సినిమా నిర్మాత ముప్పు భిక్షపతి, శంకర మల్లిఖార్జున శర్మ, చలసాని ఫణిరాజ్ కుమార్, సింగర్ గాదిరాజు సుభాషిణి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్, రాజేశ్వర్, జానకీ లక్ష్మి, చలసాని జ్యోతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా అభివృద్ధి పనులపై
### సీఎంని కలిసిన ఎంపీ బాలశౌరి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బుధవారం అమరావతిలోని ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి సీఎం చంద్రబాబును కలిసి సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ఉమ్మడి కృష్ణాజిల్లా ఒక యూనిట్ గా జల జీవన్ మిషన్ పనులను చేపట్టాలని, అప్పుడే గ్రామ పంచాయతీల మీద భారం పడకుండా ఉంటుందని, నిర్వహణలో ఇబ్బందులు ఉండవని తెలిపారు. కృష్ణాడెల్టా రైతాంగానికి తాగు నీరు, సాగు నీటి అవసరాల కోసం ప్రకాశం బ్యారేజి దిగువన పెనమలూరులోని చోడవరం వద్ద ఒక బ్యారేజి,మోపిదేవి మండలంలోని బండికోళ్ల లంక వద్ద ఒక బ్యారేజి నిర్మాణం, అలాగే ప్రకాశం బ్యారేజి ఎగువన అమరావతి మండలంలో వైకుంఠ పురం వద్ద మరొక బ్యారేజి నిర్మాణం నకు ప్రతిపాదనలు ఉన్నాయని, వాటిని ముందుకు తీసుకు వెళ్లాలని కోరారు. అదేవిధంగా కృష్ణా జిల్లాలో నాబార్డ్ కింద కొన్ని బ్రిడ్జిల నిర్మాణం కొరకు, ఎదురు మొండి బ్రిడ్జి కొరకు అదనపు నిధులు,తరకటూరు బ్రిడ్జి నిర్మాణం, తాడేపల్లి పంపుహౌస్ వద్ద బ్రిడ్జి నిర్మాణం,కంకిపాడులోని మంతెన వద్ద బుడమేరు మేజర్ డ్రైన్‌పై వంతెన నిర్మాణం, పెదపారుపూడి పామర్రు మండలాలను కలుపుతూ యలమర్రు శివారు వద్ద పుల్లేరు డ్రైన్‌పై వంతెననిర్మాణం, గూడూరు మండలం కంకటావ వద్ద వంతెన నిర్మాణం మొదలైన పనులను నాబార్డ్ గ్రాంట్ మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు సమర్పించడం జరిగింది. పై పనుల విషయమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. అని ఎంపి బాలశౌరి తెలిపారు.

## మంటాడ వెంకటేశ్వరస్వామి ఆలయంలో
## ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే కైలే



**పామర్రు జనవరి 15 మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ మూడో రోజున కనుమ పర్వదినం సందర్భంగా పామర్రు మాజీ శాసనసభ్యుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ పమిడిముక్కల మండలం మంటాడలోని అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అనిల్ కుమార్‌తో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి ఆయనను ఆశీర్వదించారు. ప్రజలు సంక్రాంతి పండుగ సుఖసంతోషాలతో జరుపుకుంటున్నారని, భవిష్యత్తులో మరింత ఆయురారోగ్యాలతో వారంతా విలసిల్లాలని ఈ సందర్భంగా అనిల్ కుమార్ ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు మహేష్, స్థానిక ఎంపిటిసి సభ్యురాలు, ఆ పార్టీ నాయకులు ఏనుగ మస్తాన్ రావు, కోడెబోయిన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999